క్లుప్తంగా

నేత్రదానంపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది

గాజువాక: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా గాజువాక పీహెచ్‌సీ సిబ్బంది సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ అదనపు వైద్యాధికారి డాక్టర్ సీహెచ్.బదిరి నారాయణ మూర్తి మాట్లాడుతూ మరణం తర్వాత నేత్ర దానం చేయడంవల్ల మరొకరు ప్రపంచాన్ని చూడగలుగుతారన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌వో పి.నాగఅప్పారావు, హెల్త్ సూపర్‌వైజర్లు జి.రాము, ఎస్.రత్నాలు పాల్గొన్నారు.

రెండు ఎఫ్ఐఆర్‌ల నమోదు

అక్కిరెడ్డిపాలెం: డెలివరీ బాయ్‌ను కారు ఢీ కొట్టిన ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో రెండు కేసులు నమోదయ్యాయి. ఒకటి ట్రాఫిక్ కేసు, ఒకటి లా అండ్ ఆర్డర్‌లో నమోదయిందని పోలీసులు తెలిపారు. వివరాలు.. ఏఆర్ ఏఎస్ఐ సత్యనారాయణ శనివారం కారు నడుపుతూ స్కూటీపై వెళ్తున్న డెలివరీ బాయ్‌ను ఢీ కొట్టడంతో అదుపుతప్పి తూలి పడిపోయాడు. దీంతో డెలివరీ బాయ్‌కు మద్దతిస్తూ పక్కనున్న మరో కారులో వ్యక్తి కలిసి ఏఎస్ఐ కారును అడ్డగించారు. అయితే దీనిపై తన కుమారుడు విమాన ప్రయాణానికి టికెట్ బక్ చేసుకున్నాడు..స్కూటీ పాడైతే మరమ్మతులు చేయిస్తా విడిచి పెట్టాలని కోరినా వదలలేదని.. దీంతో విమానం మిస్ అయిందని ఏఎస్ఐ సత్యనారాయణ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేశారు. కాగా డెలివరీ బాయ్‌తో పాటు మద్దతుగా వచ్చిన వ్యక్తి కలిసి ఏఎస్ఐపై గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కూటమి నాయకులు పెద్దన్న పాత్ర పోషించాలి

అగనంపూడి: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగ సంస్థగా కొనసాగించడానికి కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పెద్దన్న పాత్ర పోషించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు వి.శ్రీనివాసరావు, జి.వెంకటరావు కోరారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా కూర్మన్నపాలెంలో నిర్వహిస్తున్న 1298వ రోజు రిలే దీక్షా శిబిరంలో వారు మాట్లాడారు. కేంద్రంతో మాట్లాడి తక్షణ సాయంగా రూ.ఐదు వేల కోట్లు నిధులు మంజూరు చేయించాలన్నారు.

స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి రాంప్రసాద్ విశిష్ట సేవలు



రాంప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న జేసీఐ శివశంకరరెడ్డి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి దువ్వాడ రాంప్రసాద్ విశిష్ట సేవలు అందించారని రాష్ట్ర జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (జేసీఐ) జె. శివశంకరరెడ్డి కొనియాడారు. స్టీల్‌ప్లాంట్ భద్రతా విభాగాధిపతిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన రాంప్రసాద్‌ను సోమవారం సీ భవన్‌లో సత్కరించారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ సీజీఎం ప్రవీణ్‌కుమార్, మొహంతి, వివిధ సంఘాల నాయకులు బి. సత్యనారాయణ, ఎం. వెంకటరమణ, కె. హనుమంతరావు, విందుల వరహాలు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదినం

అగనంపూడి/ఉక్కునగరం: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజును ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. 85వ వార్డు నాయకులు దువ్వాడ యుపీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. విశాఖ ఉక్కు రిలే దీక్షా శిబిరం వద్ద జనసేన నాయకులు గడసాల అప్పారావు, గంధం వెంకటరావు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

- స్టీల్‌ప్లాంట్ కూటమి నాయకులు జి. సోమన్న, కొల్లి నాగేశ్వరరావు, పి. నాగేశ్వరరావు ఉక్కునగరంలో కేక్ కట్ చేశారు. పలువురి పండ్లు పంపిణీ చేశారు.

మృతదేహం తరలించడానికి సాయం

గాజువాక: గాజువాకలో అకాల మరణం చెందిన మహిళ మృతదేహాన్ని శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తరలించడానికి స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సాయం చేశారు. కె.కల్యాణి అనే మహిళ మృతి చెందడంతో ఆమె మృతదేహాన్ని తరలించడానికి ముందకు రావాలని సౌత్ ఏసీపీ త్రినాథ్ కోరారు. దీనిపై స్పందించిన మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు తమ శాంతిరథంలో ఆమె మృతదేహాన్ని నరసన్నపేటకు తరలించారు.



కణితి గాంధీ బొమ్మ కూడలిలో నివాళులర్పిస్తున్న నాయకులు



పెదగంట్యాడ జంక్షన్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీఎమ్మెల్యే నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి తదితరులు



కాకతీయ కూడలిలో అన్నసమారాధనను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి తదితరులు



70వ వార్డులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఉరుకూటి చందు తదితరులు

నిను మరువలేం రాజన్నా..

వాడవాడలా ఘనంగా వైఎస్ వర్ధంతి

పేదల పెన్నిధి.. రైతు బాంధవుడు.. అపర భగీరథుడు దివంగత **ముఖ్యమంత్రి** డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేమని వైఎస్సార్‌సీపీ **నాయకులు** కొనియాడారు. మహానేత వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన **విగ్రహాలు, చిత్ర** పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్న**సమారాధనలు,** వస్త్రాలు, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు.



మిందిలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అమర్‌నాథ్, చింతలపూడి, గురుమూర్తిరెడ్డి

పెదగంట్యాడ: అన్ని వర్గాల ఉన్నతి కోసం పాటుపడిన గొప్పనేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిఅని మాజీ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి కొనియాడారు. 65వ వార్డు బీసీ రోడ్డులోని కాకతీయ కూడలి వద్ద వార్డు వైఎస్సార్ సీపీ కమిటీ సభ్యులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధనను నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి సామాన్యులను డాక్టర్లు, ఇంజినీర్లు చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గాజువాక పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, మహ్మద్ ఇమ్రాన్, నాయకులు పల్లా చినతల్లి, ధర్మాల శ్రీనివాసరావు, ఉంగరాల శ్రీను పాల్గొన్నారు,

- 77వ వార్డు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బట్టు పైడిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎంపీ రెడ్డి , దావూద్, మద్ది అప్పారావు, సింహాచలం తదితరులు రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.
- పెదగంట్యాడ జంక్షన్‌లో 64,75వ వార్డుల అధ్యక్షులు ధర్మాల శ్రీను, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి నాయకులు మార్టుపూడి పరిదేశి, మహేశ్వరరెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకరనారాయణ, కొయ్య భారతి, వెంకటేష్, పెంటారావు, పిట్టారెడ్డి, రాజారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

స్టీల్ వైఎస్సార్‌టీయూసీ కార్యాలయంలో..

ఉక్కునగరం: స్టీల్ వైఎస్సార్‌టీయూసీ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి వై. మస్తానప్ప వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కర్రి దాలినాయుడు, బి. రామకృష్ణ, నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి, నల్ల శ్రీనివాస్, శ్రీరాములు, కె. వెంకటేశ్వరరావు, వై. కోటి, పి. బ్రహ్మయ్య, చంద్రశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో బతికే ఉన్న నేత వైఎస్సార్

అక్కిరెడ్డిపాలెం: తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో ఇంకా బతికే ఉన్న నాయకుడు మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 68వ వార్డు మింది జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద గల మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి అమర్‌నాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్య, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీష్, వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, నాయకులు శ్యామలరావు, ఈటి శ్రీరాములు, సంధ్రాన నూకరాజు, వరదాడ వెంకటరమణ, ఈటి సురేష్, రొక్కం వెంకటరావు, రాజు, శ్రీనివాసరావు, సయ్యద్ హుస్సేన్, శ్యాంబాబు, నంబారు రాజు తదితరులు పాల్గొన్నారు.

- 69వ వార్డు తుంగ్లాంలో వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాకి అప్పల రెడ్డి, దుర్గా రెడ్డి, కమరున్నీసా బేగం, అంగ బాబూరావు, తోకాడ అప్పలరాజు రెడ్డి, అప్పలాచారి, కొల్లి సత్యం పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

గాజువాక: 67వ వార్డు పాతగాజువాక జంక్షన్‌లో వైఎస్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ గాజువాక పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ధర్మాల శ్రీను, నక్కా వెంకట రమణ, బొడ్డు గోవింద్, మంత్రి శంకరనారాయణ, పల్లా పెంటరావు, అన్నవరం, మధుసూదన్‌రెడ్డి, అన్నపూర్ణ, లక్ష్మి, కల్పన, సూర్య, రామలక్ష్మి, దుర్గమ్మ, ఉమ, విజయలక్ష్మి, కనకలక్ష్మి, కాకినాడ పెంటారావు, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

- 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో కొత్తగాజువాక జంక్షన్‌లోని వైఎస్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు, పేరం రామకృష్ణారెడ్డి, గూన శ్రీనివాసరావు, ఎన్నేటి కనకారావు, కుప్పిలి సత్యనారాయణ, జగదీష్‌రెడ్డి, ఈశ్వరరావు, నయీమ్, రాజు, ఉమాదేవి, ఫాతిమా, లక్ష్మి, లావణ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.
- 70వ వార్డు డ్రైవర్స్ కాలనీలో వైఎస్ విగ్రహం వద్ద వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు తదితరులు నివాళులర్పించారు. నాయకులు కొణతాల రాము, నీలాతి అచ్చిబాబు, కె.ఎస్.నాయుడు, ఆచారి, ఐఎస్ఎన్ రాజు, పల్లా రమణ, చట్టి అప్పలనాయుడు, నాని, దొరబాబు, రామారావు, సుధాకర్, రవి, గోపి, నాయుడు, కృష్ణ, రాజవరలక్ష్మి, బొట్ట కనకమ్మ, వాణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు ఆత్మీయ అంజలి

అగనంపూడి: కూర్మన్నపాలెం కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులకు రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు వాడపల్లి రామచంద్రరాజు, ప్రగడ శ్రీనివాసరావు, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

- 87వ వార్డు పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి ఆనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోమటి రమాదేవి, పిడుగు రమణ, కోనేటి పారిపల్లి, వడ్లపూడి ఈశ్వరరావు, జెర్రిపోతుల ఈశ్వరరావు, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.
- కణితి కూడలిలో పార్టీ జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, నాయకులు ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ప్రగడ శంకరరావు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- 86వ వార్డు రాజీవ్‌నగర్ కూడలిలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, వార్డు అధ్యక్షుడు వెలుగుల పరశురామ్, నాయకులు డాక్టర్ ప్రకాష్, చిట్టి దేముడు, శ్రీనివాస్ పట్నాయక్, మాటూరి శ్రీనివాసరావు, భూతిరాజు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.
- 88వ వార్డు వెదుళ్లనరవలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గండ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ బొప్పా నాగరాజు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ అధ్యక్షుడు వాడపల్లి రామచంద్రరాజు, నాయకులు దాడి నూకరాజు, సర్వసిద్ధి బొరయ్యనాయుడు, చట్టి తాతారావు, పల్లా చిన్న, మడక నరసింగరావు పాల్గొన్నారు.



66వ వార్డు కొత్తగాజువాక జంక్షన్‌లో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇమ్రాన్ తదితరులు



రాజీవ్‌నగర్ కూడలిలో..



67వ వార్డు పాతగాజువాక జంక్షన్‌లో చీరలు పంపిణీ చేస్తున్న దేవన్‌రెడ్డి



87వ వార్డులో చీరలు పంపిణీ చేస్తున్న కోమటి శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి



77వ వార్డు నమ్మిదొడ్డి జంక్షన్‌లో..



స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



69వ వార్డు తుంగ్లాంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బోగాది సన్యాసిరావు

ప్రభుత్వ స్థలం కబ్జా

- హెచ్చరిక బోర్డు మాయం
- రాత్రికి రాత్రి స్థలంలో నిర్మాణం
- లక్షలు చేతులు మారాయని ఆరోపణ



ఆక్రమిత స్థలంలో రాత్రికి రాత్రి నిర్మించిన ప్రహరీ

గాజువాక: వడ్లపూడి నిర్వాసిత కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేస్తున్నాడు. ఈ విషయంపై స్టీల్‌ప్లాంట్ భూసేకరణ అధికారులకు ఫిర్యాదు అందినప్పటికీ చర్యలు తీసుకోవడంలేదు. భూసేకరణ కార్యాలయానికి చెందిన రెవెన్యూ అధికారి ఒకరు సదరు ఆక్రమణదారుడికి కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తోంది.

వడ్లపూడి సెక్టార్–1లోని అప్పికొండ కాలనీలో కొన్ని స్థలాలను స్టీల్‌ప్లాంట్ భూసేకరణ అధికారులు గతంలో ఎవరికీ కేటాయించలేదు. అవి ఖాళీగా ఉన్నట్టు తెలుసుకున్న ఆక్రమణదారుడు గతంలో నకిలీ ఉత్తర్వులు తయారు చేసి ప్లాట్ నంబర్ 531ని ఆక్రమించడానికి ప్రయత్నించాడు. దీనిపై స్పందించిన అప్పటి భూసేకరణ విభాగం అధికారులు అతడి చర్యలను నిరోధించారు. ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశారు. అవి తప్పుడు ఆర్డర్లంటూ గతంలో ఎస్‌డీసీగా పని చేసిన చిరంజీవి కూడా అప్పటి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే, కొద్ది రోజుల తర్వాత ఆక్రమణదారుడు ఆ బోర్డు తొలగించి మళ్లీ నిర్మాణానికి పూనుకున్నాడు. మరోసారి విషయం తెలుసుకున్న అధికారులు మళ్లీ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దాన్ని తొలగిస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఆక్రమణదారుడిని హెచ్చరించారు. ప్రస్తుతం అప్పటి అధికారులు లేకపోవడంతో ఆక్రమణదారుడు ఆ స్థలంలో నిర్మాణం చేపట్టాడు. రాత్రికి రాత్రే ప్రహరీ నిర్మించాడు. ఈ విషయంపై వారం రోజుల కిందట భూసేకరణ అధికారులకు స్థానికులు సమాచారమిచ్చారు. అయితే, ఒక రెవెన్యూ అధికారి ఆక్రమణదారుడికి అండగా నిలబడటంతో అధికారులు దాని జోలికి రావడం లేదన్న ఆరోపణలున్నాయి.

నిర్మాణం తొలగించాలని ఆదేశించాం

ఈ విషయంపై భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.ఎస్.సునీతను, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కిరణ్‌ను సంప్రదించగా ప్లాట్ నంబర్ 531లోని ఆక్రమణను తొలగించడంతోపాటు స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మంగరాజును ఆదేశించామన్నారు. ఈసారి హెచ్చరిక బోర్డు తొలగిస్తే క్రిమినల్ కేసు నమోదు చేయాలని కూడా ఆదేశించామన్నారు. ఆర్ఐ రెండు రోజుల నుంచి మెడికల్ లీవులో ఉన్నారని చెప్పారు.

జీరో డెమరైజ్ సాధనకు కృషి



ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఎండీ అతుల్ భట్, డైరెక్టర్ ప్రసాద్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ లాభాల వైపు ప్రయాణించడానికి జీరో డెమరైజ్ సాధనకు కృషి చేద్దామని స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ పిలుపునిచ్చారు. సోమవారం ఈడీ(వర్క్స్) బిల్డింగ్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో సీఎండీ అతుల్ భట్ సారథ్యంలో డైరెక్టర్ (కమర్షియల్) జీవీఎస్. ప్రసాద్, సీజీఎం (వర్క్స్) ఇన్‌చార్జ్, సీజీఎంలు, వివిధ విభాగాధిపతులతో జీరో డెమరైజ్ ప్రతిజ్ఞ చేశారు. సీఎండీ భట్ మాట్లాడుతూ అధిక రేక్ రిటెన్షన్ టైమ్ తగ్గించడం ద్వారా జీరో డెమరైజ్ సాధించవచ్చన్నారు. యాజమాన్యం టర్న్ అరౌండ్ ప్లాన్ రూపొందించిందని, అందులో భాగంగా రెండు బ్లాస్ట్‌ఫర్నేస్‌లలో ఉత్పత్తిని గరిష్టంగా పెంచుతామన్నారు. తద్వారా స్టీల్‌ప్లాంట్ గరిష్ట లాభాలను సాధిస్తుందన్నారు. సీనియర్ అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆటోనగర్ ఆర్‌వోబీ పనుల్లో కదలిక

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్ చుక్కవానిపాలెం వద్ద ఆర్‌వోబీ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని ఆటోనగర్ ఐలా అధ్యక్ష,కార్యదర్శులు కె.సత్యనారాయణ రెడ్డి (రఘు), చీకటి సత్యనారాయణ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం సోయల్ టెస్టింగ్ (మట్టి పరీక్ష)కు పనులు జరిగే ప్రాంతం వద్ద ఆంధ్రాయూనివర్సిటీ అధికారులు శాంపిల్స్‌ను సేకరించారు. నిర్మాణ పనులకు అవసరమైన మెషినరీను ఆర్‌వోబీ పనులు జరిగే ప్రాంతంలో సమకూర్చినట్లు ఐలా ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఐలా వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, కోశాధికారి పి.పద్మావతి, కార్యదర్శి జి.రామకృష్ణం రాజు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

స్టీల్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులకు తక్షణం జీతాలు చెల్లించాలని స్టీల్ సీఐటీయూ, మిత్రపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ అంశంపై ఉక్కు అడ్మిన్ కూడలి వద్ద ధర్నా చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు జె. అయోధ్యరామ్ మాట్లాడుతూ సగం జీతం చెల్లించడం వల్ల ఉద్యోగులు బ్యాంకులకు డిఫాల్ట్ అవుతున్నారన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి యు. రామస్వామి , వై.టి. దాస్, బి. అప్పారావు, కె. గంగాధర్ పుల్లారావు, మిత్రపక్షాల నాయకులు రామ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.